సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం । 27 । డిసెంబర్ । 2022



వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం
వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, అరకు పార్టీ పరిశీలకులు కొండపల్లి కొండబాబు పిలుపునిచ్చారు. 8లో



ఘనంగా క్రిస్మస్ వేడుకలు 8లో
మల్లంపేట చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా అరకు ఎంపీ మాధవి పేదలకు రగ్గులు, చీరలు పంపిణీ చేశారు.



మన్యంలో భిన్న వాతావరణం
జిల్లాలో సోమవారం భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. మంచు మచ్చుకైనా కనిపించలేదు. 8లో

న్యూస్‌రీల్

ఉపాధి శిక్షణకు 17న అభ్యర్థుల ఎంపిక

అరకులోయ రూరల్ : టూరిజంలోని ఫుడ్ అవుట్‌లెట్ మేనేజర్, హౌస్ కీపింగ్ విభాగాల్లో ఉద్యోగాల (ఉపాధి)కు గాను శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జాబ్స్ కోఆర్డినేటర్ శ్యామ్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వచ్చేనెల 17న రవ్వలగూడ వైటీసీ కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 19 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 6303000080, 9492572737 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

వాహనాల వేలం 30కు వాయిదా

అడ్డతీగల: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద నిర్వహించ తలపెట్టిన వేలం వాయిదా వేసినట్లు ఎస్‌ఐ అప్పలరాజు తెలిపారు.కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడిన వేలాన్ని ఈనెల 30వ తేదీన ఉదయం 9 గంటలకు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఐటీడీఏ స్పందనకు 28 అర్జీలు



సమస్యలు తెలుసుకుంటున్న పీవో సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్

రంపచోడవరం: స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనలో 28 అర్జీలు అందాయి. ఐటడీఏ పీవో సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. వ్యక్తిగత సమస్యల్లో కొన్నింటిని అక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ డేవిడ్‌రాజు, నాగేశ్వరరావు, ఏపీడీ శ్రీనివాసరావు, అనూష, డాక్టర్ రాధిక, గోపిక, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్జీల్లో కొన్ని..

- పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. - గంగపాలెం గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలని, తాగునీటికి బోర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అర్జీ అందజేశారు.
- రంపచోడవరం మండలం రంప, కొత్తపాకల గ్రామాల మధ్య పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందింది.
- కొండమొదలు పంచాయతీ మెట్టగూడెం గిరిజనులు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని పూనెం సుబ్బలక్ష్మి అనే మహిళ కోరింది.

1510 బియ్యం కార్డులు మంజూరు

సాక్షి,పాడేరు: జిల్లాలోని 22 మండలాల పరిధిలో కొత్తగా 1510 బియ్యం కార్డులు మంజూరయ్యాయని కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం ఆయా లబ్ధిదారుల నుంచి ఈకేవైసీ తీసుకుని కొత్త రైస్‌కార్డులను ప్రింట్ చేయాలని ఆయన ఆదేశించారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు: ఆధార్ కార్డులు 2010 నుంచి 2016 మధ్య పొందిన వారంతా మళ్లీ అప్‌డేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ సూచించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో ఆధార్ కార్డుల నవీకరణకు సంబంధించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ గుర్తింపు కార్డుల ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలు,బ్యాంకుల సేవలను పొందవచ్చన్నారు. ప్రజలంతా ఆధార్ నమోదు కేంద్రాలకు తగిన రుజువు పత్రాలతో వెళ్లి ఆధార్‌కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఎంయూ అధికారి మల్లికార్జున, ఆధార్ నమోదు ప్రతినిధి నాగరాజు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రబీ జోష్

జిల్లాలో ఖరీఫ్ మాదిరిగానే గిరి రైతులకు రబీ సాగు కూడా కలిసొచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఈ సీజన్‌లో రాజ్‌మా, అపరాలు, కూరగాయలు సాగుకు ప్రాధాన్యమిస్తారు. వీటిలో అధిక విస్తీర్ణంలో వరిని పండిస్తున్నారు. పుష్కలంగా సాగునీరు, వాతావరణం అనుకూలంగా ఉండటంతో రబీపై గిరి రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.



పెదబయలు మండలం కిముడుపల్లి ప్రాంతంలో వరి నారుమడులు



పాడేరు మండలం గుర్రగరువులో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన మహిళా రైతు

- వ్యవసాయ పనుల్లో నిమగ్నం
- నారుమడుల తయారీ
- సంప్రదాయ విత్తనాల వినియోగానికి ప్రాధాన్యం
- పుష్కలంగా నీటి నిల్వలు
- గిరి రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

సాక్షి,పాడేరు: జిల్లాలో రబీ సాగు సందడి నెలకొంది. ఖరీఫ్‌లో మంచి దిగుబడులు సాధించిన రైతులు అదే జోష్‌తో సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. ఖరీఫ్‌లు పుష్కలంగా వర్షాలు కురవడంతో జిల్లా వ్యాప్తంగా నీటినిల్వలు అందుబాటులో ఉన్నాయి. లోతట్టు వ్యవసాయ భూముల్లో ఏటా రబీలో వరి పండించడం ఆనవాయితీగా వస్తోంది. ఖరీఫ్ వరి కోతలు పూర్తయిన భూముల్లో గిరి రైతులు తమ వద్ద ఉన్న సంప్రదాయ విత్తనాలతో నారుమడులు సిద్ధం చేశారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో జిల్లాలోని రంపచోడవరం, చింతూరు, పాడేరు డివిజన్ల పరిధిలో నారు ఆశాజనకంగా ఉంది. రబీ సాగుకు సంబంధించి గ్రామ సచివాలయాల పరిధిలోని వ్యవసాయ అసిసెంట్లు గిరి రైతులకు తగిన సలహాలు, సూచనలు అందిస్తున్నారు.

సాధారణ విస్తీర్ణానికి తగ్గట్టుగా..

ఈ ఏడాది రబీసాగు సాధారణ విస్తీర్ణానికి తగ్గట్టుగా వేసే పరిస్థితి ఉందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. సాధారణ విస్తీర్ణం 2,700 హెక్టార్లు కాగా **ఈ ఏడాది కూడా అదే విస్తీర్ణంలో సాగు** చేపట్ట**వచ్చని ఆశాఖ అధికారులు భావిస్తున్నారు.** పాడేరు **డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో 1554** హెక్టార్ల **విస్తీర్ణంలో వరి వేసేందుకు రైతులు** ఏర్పాట్లు **చేసుకుంటున్నారు. ముంచంగిపుట్టు** మండలంలో **184 హెక్టార్లు, పెదబయలు 271, డుంబ్రిగుడ** 119, అరకులోయ 83, అనంతగిరి 99, హుకుంపేట 114, పాడేరు 198, జి.మాడుగుల 156, చింతపల్లి 59, జి.కె.వీధి 140, కొయ్యూరు 120 హెక్టార్ల విస్తీర్ణంలో రబీ నాట్లు వేసే అవకాశం ఉందని వ్యవసాయశాఖ భావిస్తోంది.

వచ్చే నెల రెండో వారం నుంచి..

ఏజెన్సీలో సాగుకు చెరువులు, చెక్‌డ్యామ్‌ల నీరే ఆధారం. వీటిలో పుష్కలంగా నీరుంది. పంట కాలువల ద్వారా నీటిని నాట్లు వేసేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. వచ్చే నెల రెండో వారం నుంచి నాట్లు వేసే అవకాశం ఉందని వ్యవసాయశాఖ తెలిపింది.

అనుకూలంగా వాతావరణం



ఏజెన్సీలో రబీ సీజన్‌కు సంబంధించి వరి నారు మళ్లు సిద్ధం చేసుకునేందుకు వాతావరణం అనుకూలంగా ఉంది. నారు పోసిన చోట ఆశాజనకంగా ఉంది. సకాలంలో నాట్లు వేసుకుంటే దిగుబడి బాగుంటుంది. లైన్ల విధానంలో నాట్లు వేసుకోవడం శ్రేయస్కరం. రైతుల వద్ద నెల్లూరు సన్నాలు, శ్రీధృతి విత్తనాలు పుష్కలంగా ఉన్నందున వ్యవసాయశాఖపై ఆధారపడలేదు.

– ఎస్‌బీబీఎస్ నందు, జిల్లా వ్యవసాయాధికారి, పాడేరు

గడువులోగా పనులు పూర్తిచేయకుంటే చర్యలు



సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సాక్షి,పాడేరు: నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం తన చాంబర్‌లో వివిధ పథకాల కింద చేపట్టిన రోడ్ల నిర్మాణాలపై ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్‌లో నిర్వహించిన సమీక్షలో పనులు పూర్తికి తగిన ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. అయితే కొన్ని పనుల్లో ప్రగతి కనబడకపోవడం సమంజసం కాదన్నారు. ఆయా పనులపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లకు రూ.5లక్షల జరిమానా విధించాలని పీఐయూ ఈఈ లావణ్యకుమార్‌ను ఆదేశించారు.ఆయా కాంట్రాక్టర్లతో కలెక్టర్ మాట్లాడారు. వారి సమస్యలు, పనుల జాప్యానికి కారణాలను ఆయన తెలుసుకున్నారు. పనులు పూర్తి చేసేందుకు గడువు పెంచారు. నిర్దేశించిన సమయంలోగా పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆదేశించారు. గూడెంకొత్తవీధి మండలంలో పనులు ప్రారంభించకపోవడంపై డీఈఈ కల్యాణ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. డీఈఈలు రవికుమార్, డి.రవికుమార్, ఈశ్వరరావు, కల్యాణ్, ఏఈఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వంద గ్రామాల్లో భూ రీసర్వే లక్ష్యం

- ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తి చేయాల్సిందే
- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు



వీడియో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సాక్షి,పాడేరు: జిల్లాలోని వంద గ్రామాల్లో భూముల రీసర్వే వచ్చే ఏడాది ఫిబ్రవరి 28నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలోని రంపచోడవరం, పాడేరు డివిజన్ల పరిధిలో ఐటీడీఏ పీవోలు, సబ్‌కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో సోమవారం నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. జిల్లాలోని పాడేరు డివిజన్‌లో 79 గ్రామాలు, రంపచోడవరం పరిధిలో 40 గ్రామాల్లో 10 లక్షల ఎకరాలు రీసర్వే చేయాలని ప్రభుత్వం లక్ష్యం విధించిందన్నారు. ఇప్పటి వరకు 50వేల ఎకరాల భూముల్లో సర్వే పూర్తి చేశారన్నారు. రానున్న ఆరునెలల వ్యవధిలో సర్వే మొత్తం పూర్తి చేయాలని సూచించారు. భూమి పట్టాలు ఉన్న రైతులకు, అదే భూమి సాగు చేస్తున్న రైతులకు ఫారం9(2) కింద నోటీసులు జారీ చేసి సర్వే చేయాలని ఆదేశించారు. ఈనెల 31వతేదీకి 50 గ్రామాల్లో వెక్టరైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు సమన్వయంతో పనిచేయాలని, ఉదయం 8.30 గంటలకే గ్రామసర్వేయర్లు విధుల్లోకి చేరాలని సూచించారు. అవసరమైన స్టేషనరి కొనుగోలుకు తహసీల్దార్‌కు రూ.15వేల నిధులు విడుదల చేస్తామన్నారు. పట్టా భూములు, డి.పట్టాభూములకు మ్యుటేషన్ చేయాలని ఆదేశించారు. 1/70 చట్టం పక్కాగా అమలులో ఉంటుందని, భూముల రీసర్వే ప్రక్రియను వెబ్‌ల్యాండ్ 2లో జరుగుతుందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా అధికారులు ఆయా గ్రామాల్లో వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, ఐటీడీఏ పీవోలు ఆర్.గోపాలకృష్ణ, సూరజ్ గనోరే, పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్, డీఆర్వో దయానిధి, సర్వేశాఖ ఏడీ మోహనరావు పాల్గొన్నారు.

గిరి యువతకు ఉపాధే లక్ష్యం

- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే
- వైటీసీలో శిక్షణ కేంద్రం సందర్శన

రంపచోడవరం: ఏజెన్సీలో గిరి యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే అన్నారు. స్థానిక వైటీసీలో (యూత్ ట్రైనింగ్ సెంటర్) శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పోలీస్‌శాఖ జారీ చేసిన నోటిఫికేషన్‌లో కానిస్టేబుల్, ఎస్‌ఐ ఉద్యోగాలు పొందేందుకు నిర్వహించే రాత పరీక్షకు 341 మంది గిరిజన యువతను ఎంపిక చేసినట్టు చెప్పారు. వీరికి 40 రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వీరిలో 80 మంది యువతులు, 258 యువకులు ఉన్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని ఐటీడీఏల పరిధిలో గిరిజన యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. వైటీసీలో శిక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావును ఆదేశించారు. శిక్షణ కార్యక్రమం కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సతీష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన వివరించారు.

పవర్ కెనాల్ గండి పనుల పరిశీలన

మోతుగూడెం: డొంకరాయి పవర్ కెనాల్ గండి పూడ్చివేత పనులను ఏపీ జెన్‌కో హైడెల్ డైరెక్టర్ ఎంవీ సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సుమారు 15 రోజుల్లో పనులు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అనంతరం ఫోర్‌బే డ్యాం, పవర్ కెనాల్ పరిశీలించి ఏమైనా పనులుంటే యుద్ధప్రాతిపదికన సరిదిద్దాలని ఆదేశించారు. హైడల్ సీఈ శేషారెడ్డి, స్థానిక చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న హైడల్ డైరెక్టర్ ఎంవీ సత్యనారాయణ

ఊటనీరే తాగునీరు



ఊట నీటిని సేకరిస్తున్న గిరి యువతి

- ఏడాదిన్నర క్రితం పాడైన సోలార్ మంచినీటి పథకం
- మరమ్మతులు చేపట్టని అధికారులు
- సాడేకు గ్రామ గిరిజనుల అవస్థలు

సాక్షి,పాడేరు: జి.మాడుగుల పంచాయతీలోని సాడేకు గ్రామంలోని 18 గిరిజన కుటుంబాలు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నాయి. ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డును ఆనుకొని ఉన్న ఈ గ్రామ గిరిజనులు పంట భూములకు సమీపంలోని ఊటనీటిని సేకరించి వినియోగిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.10 లక్షలతో గ్రామంలో సోలార్ తాగునీటి పథకం నిర్మించారు. ఇంటింటికి కుళాయిలు ఏర్పాటుచేశారు. బోరుబావిలోని మోటార్ వ్యవస్థ పాడవడంతో ఏడాదిన్నర నుంచి పనిచేయడం లేదని గ్రామ గిరిజనులు తెలిపారు. అప్పటినుంచి వీరికి తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గ్రామ సమీపంలోని పంటభూముల వద్ద ఊటనీటిని సేకరించి తాగునీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. వర్షం కురిసే సమయంలో బురదనీరే ఆధారమవుతుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు సోలార్ పథకానికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు. దీనిపై జి.మాడుగుల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా సోలార్ తాగునీటి పథకాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు జల్‌జీవన్‌మిషన్ నిధులు రూ.1.5లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారు. కొత్త మోటార్ రెండు రోజుల్లో అమర్చి గిరిజనులకు ఇంటింటి కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.



సాడేకులో నిరుపయోగంగా సోలార్ మంచి నీటి పథకం

అధునాతన టెక్నాలజీతో బోధన

- ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ముంచంగిపుట్టు: రాష్ట్రంలో విద్యారంగానికి ప్రాధాన్యమిస్తూ అధునాతన టెక్నాలజీతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను తీసుకొస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలోని జోలాపుట్టు పంచాయతీ పనసపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో సోమవారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఆమె పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్య అందిస్తోందన్నారు. పేదవాళ్లు తమ పిల్లలను చదువుకు దూరం పెట్టే రోజులు పోయాయని ధనికులతో సమానంగా ఉన్నత చదువులు అభ్యసించేలా జగనన్న విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చారని ఆమె అన్నారు. ఏ రాష్ట్రంలోను విద్య ఇంత ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. విద్యార్థులకు డిజిటల్ బోధన కోసం బైజుస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. విద్యార్థులంతా చక్కగా చదువుకుని జగన్‌మామయ్య నమ్మకాన్ని నిలబెట్టాలని ఆమె విద్యార్థులను ఆమె కోరారు. స్థానిక ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనం నోయిన, ఎంపీటీసీలు కమల, భాగ్యలక్ష్మి, గణపతి, ఎంపీడీవో కిరణ్ కుమార్, ఎంఈవో చెల్లయ్య, హెచ్‌ఎం పుష్పవతి, పార్టీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, సీఆర్పీలు పాల్గొన్నారు.



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ

దేవాలయాలుగా తీర్చిదిద్దిన సీఎం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అనంతగిరి: పాఠశాలలను దేవాలయాలు తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికలు-1 పాఠశాలలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం మల్లీశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆయన జ్యోతిని ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మండలంలోని 14 ఆశ్రమ పాఠశాలలు, 6 యూపీ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 912 ట్యాబ్‌లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు-నేడు పథకంలో విద్యావ్యవస్థ బలోపేతానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని, గిరిజన విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హెచ్‌ఎం ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తన నిధుల నుంచి జనరేటర్ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



పనసపుట్టులో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ఆకట్టుకున్న నృత్యాలు

విద్యావ్యవస్థలో అమలుచేసిన అమ్మ ఒడి, తదితర పథకాలపై చిన్నారులు నృత్యాలు, నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. వారితో కలిసి ఎమ్మెల్యే పాల్గుణ థింసా నృత్యం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ రూతు, ఎంపీడీవో శ్రీహర్షిత్, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, ఎంఈవో వెంకటరావు, ఎంపీటీసీ మితుల, శ్రావణి, సర్పంచ్ పెంటమ్మ పాల్గొన్నారు.



విద్యార్థినులతో కలిసి థింసా నృత్యం చేస్తున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ

ఉమానీలకంఠేశ్వరునికి ఎస్పీ దంపతుల పూజలు



ఉమానీలకంఠేశ్వరస్వామికి పూజలు చేస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్ దంపతులు

సాక్షి,పాడేరు: స్థానిక శివాలయంలో ఉమానీలకంఠేశ్వరస్వామికి ఎస్పీ సతీష్‌కుమార్ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్పీ దంపతులు,కుటుంబ సభ్యుల పేరిట శివలింగానికి పాలాభిషేకం పూజలు జరిపారు. శివాలయంలో సీసీ కెమెరాల వ్యవస్థ ఏర్పాటుపై ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, ఇతర కమిటీ ప్రతినిధులను ఎస్పీ అభినందించారు.

సనాతన హిందూ సంప్రదాయం ఉత్తమమైనది

వీహెచ్‌పీ సహ ప్రముఖ్ సూర్యనారాయణ

అడ్డతీగల: సనాతన హిందూ సంప్రదాయం ఉత్తమమైనదని విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార విభాగ్ ప్రాంత ధర్మ ప్రసార సహ ప్రముఖ్ వి.సూర్యనారాయణ అన్నారు.మండలంలోని తిరుమలవాడలో సోమవారం వీహెచ్‌పీ ధర్మప్రసార విభాగ్ ఆధ్వర్యంలో ధర్మ రక్షా దివస్‌లో భాగంగా ఘర్‌వాపసీ కార్యక్రమం నిర్వహించారు. మత మార్పిడిలు అరికట్టవలసిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన సూచించారు. పరమతంలోకి వెళ్లి ఇమడలేని వారిని తిరిగి హిందూ మతంలోనికి ఆహ్వానించే ఘర్‌వాపసీ కార్యక్రమాన్ని విరివిగా చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో ఈ గ్రామంలో మతం మారిన 14 హిందూ కుటుంబాల్లో 11 కుటుంబాల వారు సోమవారం తమ సమక్షంలో తిరిగి హిందూమతంలో చేరారన్నారు. వీరితో కనకదుర్గమ్మవారికి,ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి తిరిగి హిందూమతంలోకి చేర్చామన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ ప్రాంత సేవా సహ ప్రముఖ్ ఎస్.భావన్నారాయణ, ధర్మ రక్షక్ కె.అమలేశ్వరి పలువురు వీహెచ్‌పీ నేతలు పాల్గొన్నారు.



గిరిజనులతో సమావేశమైన ప్రతినిధులు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న శివప్రసాద్



జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్, క్రీడాకారులు

కొయ్యూరు: క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు పొందవచ్చని నేనుసైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకుడు కె.శివప్రసాద్ అన్నారు. అరకు ఎంపీ మాధవి చొరవతో సోమవారం మండలంలోని శరభన్నపాలెం గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ఆటస్థలంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు బుధవారం వరకు జరుగుతాయన్నారు. వీటిలో ప్రతిభ కనబరిచిన వారు జాతీయస్థాయిలో ఆడేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. సర్పంచ్ కిముడు సత్యనారాయణతో కలిసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర సహాయ కోఆర్డినేటర్లు సుధాకర్, రమణ, కోశాధికారి పుష్పలత, నేనుసైతం ఫౌండేషన్ డైరెక్టర్లు దాడి శ్రీనివాసరావు, సురేష్ పట్నాయక్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి



రైలు జారిపడిన వ్యక్తి మృతదేహాన్ని పరిశీలిస్తున్న రైల్వే పోలీసులు

ఎస్.రాయవరం: నర్సీపట్నం–గుల్లిపాడు రైల్వే స్టేషన్ల మధ్య రైలు నుంచి జారి పడి విశాఖకు చెందిన వ్యక్తి మృతి చెందినట్టు తుని రైల్వే ఎస్‌ఐ ఎస్.కె.అబ్దుల్ మారూఫ్ సోమవారం తెలిపారు. విశాఖపట్నం టౌన్ కొత్తరోడ్డుకు చెందిన కసా రమేష్ (33) గత రాత్రి తిరుపతి వేంకటేశ్వస్వామి దర్శనానికి బెంగళూర్ స్పెషల్ రైలులో బయలు దేరాడు. మధ్యలో రైలు నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్టు రైల్వే పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

ముగ్గురు రంగురాళ్ల వ్యాపారుల అరెస్టు

నర్సీపట్నం: రంగురాళ్ల తవ్వకాల కేసులో ముగ్గురు వ్యాపారులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం రేంజర్ పి.లక్ష్మీనర్సు తెలిపారు. ఈ నెల 15న గొలుగొండ మండలం ఆరిలోవ అటవీ ప్రాంతంలో తవ్వకాలు జరపడంతో కేసు నమోదు చేశామని చెప్పారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు లోతుగా విచారణ చేశామన్నారు. గొలుగొండ మండలం జోగంపేటకు చెందిన పైల ప్రసాద్, పుత్తరగైరంపేటకు చెందిన పత్తి గోవింద్, సాలికమల్లవరానికి చెందిన జొన్నా లోవ రంగురాళ్ల క్రయ విక్రయాలు జరిపినట్టు విచారణలో రుజువైందని రేంజర్ తెలిపారు. తవ్వకాలను ప్రోత్సహించడంతో పాటు క్రయవిక్రయాల్లో ఈ ముగ్గురు వ్యాపారుల ప్రమేయం ఉన్నట్టు నిర్ధారణ కావడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కేసుతో సంబంధమున్న నలుగురు వ్యక్తులను పది రోజుల క్రితం అరెస్టు చేశామని, సాలికమల్లవరానికి చెందిన మరికొంత మందిని మంగళవారం అరెస్టు చేస్తామని రేంజర్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

- అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొండపల్లి కొండబాబు పిలుపు
- ఎమ్మెల్యే పాల్గుణ, ఎంపీపీ నీలవేణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం



మాట్లాడుతున్న అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొండబాబు, చిత్రంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అనంతగిరి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని, అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొండపల్లి కొండబాబు అన్నారు. మండల కేంద్రంలోని సోమవారం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి ఆధ్వర్యంలోని వలంటీర్లు, కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొండపల్లి కొండబాబు ముందుగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని గ్రామ వలంటీర్ల సేవలు ప్రశంసనీయమన్నారు. నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని అభినందించారు. వలంటీర్లు తమ పరిధిలో ఉన్న కుటుంబాలకు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిస్తూ, ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాలు ద్వారా చేకూరిన లబ్ధి క్షుణంగా వివరించాలన్నారు.

175 స్థానాల్లో గెలుపే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం

రాష్ట్రంలో 175 స్థానాల్లో పార్టీ గెలుపే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందులో మనమంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో నాయకులు, కార్యకర్తలందరూ సమష్టిగా, ఐక్యతగా ముందుకు సాగాలని, ఆకాక్షించారు. ఈనెల 28 నుంచి కన్వీనర్లు బాధ్యతలు స్వీకరిస్తారని, వలంటీర్లతో సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. అర్హతగల ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నాదే సీఎం జగనన్న లక్ష్యమని, అందుకు అనుగుణంగా మనం పనిచేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, ఎంపీటీసీ సభ్యులు మితుల, శ్రావణి, తౌటినాయుడు, సర్పంచ్ పెంటమ్మ, సింహాద్రి, కో–ఆప్షన్ సభ్యుడు మదీనా, మార్కెట్ యార్డు డైరెక్టర్ సూర్యానారయణ, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ స్వామి, లక్ష్మణ్, గంగులు తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న వరి కోతలు



రాజవొమ్మంగిలో యంత్రంతో వరి కోతలు

రాజవొమ్మంగి: గ్రామాల్లో ఖరీఫ్ వరి కోతలు ఇప్పుడిప్పుడే ఊపందుకొన్నాయి. జిల్లాలో దాదాపు 62వేల ఎకరాల్లో వరి సాగవుతుండగా ఇప్పటి వరకు 25,000 ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. దీంతో పాటు నూర్పిళ్లు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి. కోతలు పూర్తయ్యే సరికి మరో 20 రోజుల సమయం పట్టవచ్చని రైతులు భావిస్తున్నారు. వాతావరణం అనుకూలంగా ఉండడంతో కోసిన వరి పంటను కుప్పలుగా పెట్టి యంత్రాలతో నూర్పిళ్లు చేపడుతున్నారు. మరి కొంత మంది రైతులు నేరుగా పంటకోత యంత్రాలతో కోతలు చేపట్టి గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకొంటున్నారు. కోతలు పూర్తి చేసిన పంటను భద్రపరచుకునే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా జిల్లాలో సోమవారం సాయంకాలానికి 24 రైతు భరోసా కేంద్రాల ద్వారా 5,580 మంది రైతుల నుంచి 3,700 టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు సివిల్ సప్లయిస్ డీఎం గణేశ్‌కుమార్ తెలిపారు. దీని విలువ రూ. 7.5 కోట్లు ఉంటుందని చెప్పారు. ఇప్పటి వరకు సుమారు కోటి రూపాయల చెల్లింపుల జరిగాయని, కాగా ఒక్క రాజవొమ్మంగి మండలంలో 1,500 టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్టు చెప్పారు.

గిరిప్రదక్షిణకు ఏర్పాట్లు

అడ్డతీగల: పవనగిరి క్షేత్రంలో జనవరి 2న గిరి ప్రదక్షిణకి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ సందర్భంగా వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు పలు ధార్మిక సంఘాలు ముందుకొచ్చాయన్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస స్వామి వారికి కల్యాణం నిర్వహణకు రాజమండ్రికి చెందిన ఎఎస్‌ఐ వెంకటరమణమ్మ, ఖాదీ బండార్ దుకాణ యజమాని స్వామి తదితరులు పట్టు వస్త్రాలు అందజేశారన్నారు. ఈ సందర్భంగా క్షేత్రంలోని ఆలయాలను అందంగా అలంకరిస్తున్నట్టు తెలిపారు.



పట్టు వస్త్రాలు అందిస్తున్న ఎఎస్‌ఐ వెంకటరమణమ్మ

మన్యంలో భిన్న వాతావరణం

- కొనసాగుతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు
- కానరాని పొగమంచు
- వణికిస్తున్న చలిగాలులు
- నమోదవుతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు
- ఉదయం 7గంటలకే సూర్యోదయం



బందబయలు వద్ద ఉదయం 8 గంటల సమయంలో చలిమంటను ఆశ్రయించిన గిరిజనుడు

సాక్షి,పాడేరు: జిల్లాలో సోమవారం భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకపక్క చలిగాలులు వీస్తున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోపక్క మచ్చుకైనా మంచు కానరావడం లేదు. సూర్యోదయం ఉదయం 7గంటలకు అవుతుండడంతో చలి నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. సాయంత్రం నుంచి చలిగాలులు విజృంభిస్తున్నాయి. రాత్రి, ఉదయం వేళల్లో చలిమంటలను ఆశ్రయిస్తున్నారు.

సోమవారం చింతపల్లిలో 8.5 డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరు, అరకులోయలో 10 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఉసిరి, అల్లం ఉత్పత్తుల విలువ పెంపుపై శిక్షణ



నిట్టమామిడిలో డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇస్తున్న నాబార్డు డీజీఎం శ్రీనివాసరావు

జి. మాడుగుల: మండలంలో కె.కోడాపల్లి పంచాయతీ నిట్టమామిడిలో సోమవారం స్మైల్ సంస్థ అధ్వర్యంలో నాబార్డు ఆర్థిక సహాయంతో ఉసిరి, అల్లం విలువ పెంపుపై శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. నాలుగు సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుంచి 30 మంది పది రోజులపాటు ఈ శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాబార్డు డీజీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ అల్లం నేరుగా విక్రయించకుండా శొంఠి తదితర ఉత్పత్తులు తయారీ ద్వారా రెట్టింపు ఆదాయంతో పాటు నిల్వ చేసుకొని మార్కెట్ ధరలు పలికినప్పుడు విక్రయించుకోవచ్చని తెలిపారు. ఉసిరిని నిల్వ చేసి ఉసిరి పప్పు, ఉసిరి క్యాండీ, సుపారీ, పచ్చళ్లు, జ్యూస్, మురబ్బా, ఉసిరి పొడి వంటి ఉత్పత్తుల తయారీ ద్వారా నిల్వ చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. తయారీ చేసిన ఉత్పత్తులు రైతు సంఘాల ద్వారా మార్కెటింగ్ అవకాశాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు బాలకృష్ణ, చిన్నమ్మి, స్మైల్ రవి పాల్గొన్నారు.

బాకీ అడిగాడని గొడ్డలి పిడి కర్రతో దాడి

బెన్నవోలుకు చెందిన నిందితుడి అరెస్టు

చోడవరం రూరల్: కల్లానికి వెళ్తున్న పోతిమంతి పోతురాజుపై శానాపతి పెదకన్నంనాయుడే హత్యకు యత్నించాడని రుజువు కావడంతో అతడిని సోమవారం అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్టు చోడవరం ఎస్‌ఐ బి.అప్పలనాయుడు సోమవారం తెలిపారు. ఎస్‌ఐ వివరాల మేరకు... మండలంలోని బెన్నవోలుకు చెందిన రైతు పోతురాజు శనివారం రాత్రి నూకాలమ్మ గుడి సమీపంలో తన కల్లానికి వెళ్తున్నాడు. ఇదే అదనుగా భావించిన పెదకన్నంనాయుడు గొడ్డలి పిడి కర్రతో అతడి తలపై బాదడంతో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఈ విషయమై బాధితుడి కుమారుడు ఆంజనేయులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన తండ్రికి పెద కన్నంనాయుడు రూ.30 వేలు బాకీ ఇవ్వాలని తరచూ అడుగుతుండడంతో కక్షగట్టి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని అందులో పేర్కొన్నాడు.

పోతురాజు కుమారులు వారం క్రితం గ్రామంలో పంచాయితీ పెట్టించారు. నిందితుడు ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడంతో బాధితుడు తరచుగా అడుగుతుండటంతో ఇద్దరి మధ్య స్పర్థలు పెరిగాయి. ఈ నేపథ్యంలో కేసు విచారణలో భాగంగా పోలీసులు ఆదివారం రాత్రి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నేరం అంగీకరించడంతో అరెస్టు చేశారు. విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోతురాజు పరిస్థితి విషమంగానే ఉందని ఎస్‌ఐ తెలిపారు.

పందెంరాయుళ్లు అరెస్టు

ఎస్.రాయవరం: మండలంలోని పెదఉప్పలం సమీపంలో కోళ్ల పందాలాడుతున్న ఐదుగురిని పట్టుకున్నట్టు ఎస్‌ఐ ప్రసాదరావు సోమవారం తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన పందెంరాయుళ్లు ఇక్కడ సమీపంలోని జీడిమామిడి తోటల్లో పందాలాడుతున్నట్టు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. వీరి నుంచి 6 కోళ్లు, రూ. 9 వందలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కొయ్యూరు: మండలంలో గదబపాలెం పంచాయతీ మల్లంపేట చర్చిలో డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరకు ఎంపీ మాధవి మాట్లాడుతూ సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జీసెస్ దీవెనలు ఉంటాయన్నారు. పేదలకు రగ్గులు, చీరలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ వారా నూకరాజు, ఎంపీటీసీ బి.అప్పారావు, మూలపేట,డౌనూరు,చిట్టింపాడు సర్పంచ్‌లు రావుల వెంకటలక్ష్మి, పొట్టిక భవాని, ఎస్.నూకాలమ్మ తదితరులు ఎంపీని సత్కరించారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కన్నూరుపాలెం విద్యార్థులు



జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన కన్నూరుపాలెం హైస్కూలు విద్యార్థులు

కశింకోట: మండలంలోని కన్నూరుపాలెం హైస్కూలుకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి ఖో–ఖో పోటీలకు ఎంపికయ్యారు. టెన్త్ చదువుతున్న సీహెచ్. దుర్గాప్రసాద్, కె.దుర్గాప్రసాద్, 9వ తరగతి చదువుతున్న పి.జ్యోత్స్న ఇటీవల కర్నూలు జిల్లా ఆత్మకూరులో జరిగిన రాష్ట్ర స్థాయి ఖో–ఖో పోటీల్లో ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ తరపున ఆడేందుకు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 30 వరకు పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్టు పీడీ పి. వీరునాయుడు సోమవారం తెలిపారు.

ఆటోలో తరలిస్తున్న 10 కిలోల గంజాయి పట్టివేత

ఇద్దరు అరెస్ట్



స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితులతో సీఆర్పీఎఫ్ పోలీసులు

సాక్షి, పాడేరు: జి.మాడుగుల మండలం నుంచి మైదాన ప్రాంతానికి ఆటోలోని అక్రమంగా తరలిస్తున్న పది కిలో గంజాయిని, సీఆర్పీఎఫ్ సీఐ సత్యరాజ్ పట్టుకున్నారు. సోమవారం పాడేరు సమీపంలోని కరకపుట్టు వద్ద సీఆర్పీఎఫ్ పోలీస్‌లు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో జి.మాడుగుల నుంచి వచ్చిన ఆటోను ఆపి తనిఖీ చేయగా, 10 కిలో గంజాయి బయటపడింది. దాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వీరిది మైదాన ప్రాంతంగా గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఏపీ ఫైబర్‌లో నూతన ఇంటర్నెట్ ప్యాకేజీలు



మాట్లాడుతున్న మోహనరావు

అనకాపల్లి టౌన్: ఏపీ ఫైబర్‌లో ప్రవేశపెట్టిన నూతన ఇంటర్నెట్ ప్యాకేజీలతో రాష్ట్ర ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఉమ్మడి విశాఖ జిల్లా ఏపీ ఫైబర్ మార్కెటింగ్ మేనేజర్ గంట మోహనరావు పేర్కొన్నారు. రింగ్‌రోడ్డులోని ప్రైవేటు భవనంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్త ప్యాకేజీని ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాలకు సైతం ఇంటర్నెట్ సేవలు అందించాలనే సీఎం ఆశయ సాధనకు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఏపీ ఫైబర్‌నెట్‌లో హోం అల్ట్రా ద్వారా నెలకు 20 ఎంబీ స్పీడుతో 400 జీబీ రూ.190లకు, 50 ఎంబీ స్పీడ్‌తో అన్‌లిమిటెడ్ డేటా నెలకు రూ.249లకు అందిస్తామన్నారు. ఓటీపీలతో కూడిన ప్యాకేజీలు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

విస్తృతంగా ప్రభుత్వ పథకాలపై ప్రచారం



వలంటీర్లు, కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించాల్సింది వలంటీర్లు, కన్వీనర్లేనని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలోని గ్రామ వలంటీర్లు, కన్వీనర్లతో సోమవారం ఉరుము గ్రామం వద్ద సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతీరును గ్రామస్తులకు వివరించాలన్నారు. ప్రభుత్వంపై జరుగుతున్న అసత్య ప్రచారాలు తిప్పకొట్టాలన్నారు. అర్హలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె అన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి త్వైకాండో పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు



పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉమాదేవి

అచ్యుతాపురం(అనకాపల్లి): రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు అచ్యుతాపురం కేజీబీవీ విద్యార్థినులు ఎంపికయ్యారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో అండర్– 14 విభాగంలోని 22 కిలోల కేటగిరీలో పి.తేజ సత్యశ్రీ, 26 కిలోల కేటగిరీలో వి.గీతిక, అండర్–17 విభాగంలోని 32 కిలోల కేటగిరీలో పి.నాగలక్ష్మి పతకాలు సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 28 నుంచి 30 వరకూ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్టు ఆ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్.ఉమాదేవి, పీఈటీ దేవారపు బేబీరాణి తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులను అభినందించారు.

విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా..

- సీమునాపల్లిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని కార్మికుడి మృతి
- పాతవలసలో విషాదఛాయలు



నారాయణమూర్తి (ఫైల్)



నారాయణమూర్తి మృతదేహం

చోడవరం రూరల్/ కె.కోటపాడు: మరో అరగంటలో ఇంటికి చేరుకోవాల్సిన పాతవలస గ్రామానికి చెందిన జామి నారాయణ మూర్తి(36)ని గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో దుర్మరణం చెందాడు. చోడవరం మండలం సీమునాపల్లి సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ విషయం తెలియడంతో సోమవారం కె.కోటపాడు మండలం పాతవలసలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు నారాయణమూర్తి అచ్యుతాపురంలోని ఓ ప్రైవేటు కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఎప్పటిలాగానే డ్యూటీని పూర్తి చేసుకున్న అతడు కంపెనీ బస్సులో చోడవరం మండలం వెంకన్నపాలెం వరకు వచ్చి అక్కడ ఉంచిన తన బైక్‌పై గ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో బైక్‌పై ప్రయాణించిన పది నిమిషాల్లోనే గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు మృతుడు జేబులో ఆధార్‌కార్డులో చిరునామా ఆధారంగా పాతవలసలో కుటుంబీకులకు సమాచారం అందించారు. అందరితో సరదాగా ఉండే నారాయణమూర్తి మృతితో స్వగ్రామంలో విషాదం నెలకొంది. అతడికి నాలుగేళ్ల క్రితమే యడ్లవానిపాలెం గ్రామానికి చెందిన అనూషతో వివాహమైంది. వీరికి ఏడాది వయస్సు బాబు, తల్లిదండ్రులు సూర్యారావు, రాము ఉన్నారు. ఇంటికి ఎప్పటిలాగే చేరుకుంటాడని ఎదురు చూస్తున్న వీరికి దుర్వార్త అందడంతో కన్నీరు మున్నీరయ్యారు.

బాధిత కుటుంబాన్ని విజయవాడ నుంచి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఫోన్లో పరామర్శించారు. స్వగ్రామంలో నారాయణమూర్తి మృతదేహానికి ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ అనురాధ నివాళులర్పించి, వారిని ఓదార్చారు. మృతుడు అన్నయ్య నాయుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని చోడవరం ఎస్‌ఐ బి.అప్పలనాయుడు తెలిపారు.

వైకుంఠ ఏకాదశికి పకడ్బందీ ఏర్పాట్లు

మహారాణిపేట(విశాఖ దక్షిణ): వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా వచ్చే నెల 1,2,3 తేదీల్లో రుషికొండ వద్ద గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి సరఫరా, క్యూలైన్లు ఏర్పాటు, మరుగుదొడ్లు ఏర్పాటు, పార్కింగ్, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE

- 80 Yards పట్టా House for Sale at Kailaspuram Walkable Distance to in ORBIT Shopping Mall. Contact : Direct Parties. Ph : 77803 64404 [V-775061]

PLOT FOR SALE

- దువ్వాడ రైల్వేస్టేషన్‌కి – 7 కి.మీ, 140 గజాలు 8 లక్షలు, స్టీల్ ప్లాంట్‌కి 7 కి.మీ, 130 గజాలు 7 లక్షలుకే ఇంటి స్థలం కలదు. ఫోన్ : 73864 14017 [V-778223]
- బంపర్ ఆఫర్ : గోల్డ్ కాయిన్ ఫ్రీ. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు 200 Ft. రోడ్డు ఆనుకొని VMRDA ప్లాట్లు బ్యాంక్ లోన్‌తో & విజయనగరం 200 Ft. రోడ్డు ఆనుకొని వాయిదాలో కలవు. ఫోన్: 98881 73456 [V-1743]

Services

ఆయుర్వేదం

- బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడను. సంప్రః 9603055647, 7995392747 [G-856]

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :– బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :– 98484 88068/ 77992 23300 [V- 475]

OLD AGE HOME

- డా॥ రాధిక గోల్డ్ ఏజ్ హోమ్స్ : వృద్ధులకు, మంచాన ఉన్నవారికి వైద్యచికిత్స, 24 గంటలు డాక్టర్స్, నర్సస్, ఆయా, వసతి మరియు భోజన సదుపాయం. గోపాలపట్నం– విశాఖ. ఫోన్ : 98921 74471 / 72 [V- 1667]
- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 775064]

SEPTIC TANK CLEAN

- అఖిల్ సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్‌తో అతి తక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన, లేకుండా క్లీన్ & పైపు జామ్స్ క్లీన్ చేయబడును. లోడుకు రూ. 1000/-. ఫోన్ : 96664 88883, 86393 63139 [V-1676]
- జి.వి.ఎమ్.సి. సెప్టిక్‌క్లీన్ : హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 10 ని॥ల్లో క్లీన్ చేయబడును. లోడుకు రూ. 1000/-. ఫోన్ : 85559 15156, 63047 78185, 70326 67110 [V-780421]

Wanted

- శ్రీనగర్ బ్రాంచ్ ఆఫీస్‌లో వర్క్ చేయుటకు లేడీ మేనేజర్ రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ మేనేజర్ అర్జెంటుగా కావలెను. జీతం : 15,000 to 25,000/- . ఫోన్ : 93633 99007 [V-1142905]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776224]
- ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేయుటకు (IMD) సీనియర్ సిటిజన్స్, V.R.S. ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ కావలెను. సంప్ర : 73373 47899, 73373 37899 [V-6451]
- చదువుతో సంబంధం లేకుండా వైజాగ్ ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18 నుండి 35 సం॥లు గల యువకులు కావలెను. జీతం 12,000/- + ఫుడ్, రూమ్స్ సదుపాయం కలదు. డైరెక్ట్ జాయినింగ్. ఫోన్: 91542 96345, 91542 96346 [V- 26450]
- ఎటువంటి ఇంటర్వ్యూ లేకుండా చదువుతో సంబంధం లేకుండా వైజాగ్‌లో గల ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18 నుండి 35 వయస్సు గల యువకులు కావలెను. జీతం 12,000/-. డైరెక్ట్ జాయినింగ్. ఫోన్: 97051 94330, 97046 37370 [V- 26449]
- రెడీమేడ్‌షాపులో పనిచేయుటకు సేల్స్ కొరకు M/F కావలెను. జీతం : 8,000/- నుండి 12,000/-+ 4 వీక్లీ ఆఫ్స్, పవన్ ఫ్యామిలీ అపెరల్, ద్వారకానగర్, వైజాగ్. ఫోన్ : 94408 02452, 94408 02456 [V- 652]
- రిలయన్స్ సంస్థ నందు పనిచేయుటకు ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్స్ & ఎలక్ట్రీషియన్స్ కావలెను. Q : ITI/Diploma / EEE, Sal +PF + ESI కలవు©93467 75592, 96666 35187 [B-731]
- ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు ఏజంట్స్‌గా కావలెను. 9034974058 [G-791]
- ప్రముఖ బ్యాంక్‌లో జనరల్ & నైట్ Shift చేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age: 40 to 53 yrs Sal + Incentives, ప్రదేశం: నైట్: MVP కాలనీ, గాజువాక, జనరల్: కసిరి, అనకాపల్లి. © 89857 49622 [B-755]
- ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227 [G-776210]
- అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి పేషెంట్‌కేర్/ ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్. Exp. ఫ్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882, 9963489661 [HA-789]
- ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో వర్క్‌చేయుటకు కార్గో సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, లోడర్స్, సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీ: 21,000/- to 30,000/- రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to డిగ్రీ. 9985784184 [H-778948]
- హైదరాబాదులోని ఆప్తా హోం కేర్ లో పనిచేయుటకు 21-45సం॥గల M/F కేర్‌టేకర్స్/ అటెండర్లు, కావలెను. జీతం: 16–18వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్స్ కలవు. 6300813664 [G-332]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం